జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 6 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10




## కెసిఆర్ తో కలిసి సన్నాహక సమావేశం లో పాల్గొన్న రాష్ట్ర నాయకులు చింతల వెంకటేష్వర్ రెడ్డి



**భువనగిరి,ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి)** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ, ఖమ్మం మహబూబ్ నగర్ జిల్లాల,ముఖ్య నేతలతో పార్టీ అధినేత చంద్రశేఖర రావు అధ్యక్షతన సనహక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ అధ్యక్షతన శనివారం ఎర్రవెల్లి నివాసంలో నిర్వహిం చిన ఈ సమా వేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రి వర్యులు,సూర్యాపేట శాసన సభ్యులు గుంతకంట్ల జగదీశ్ రెడ్డి,తెలంగాణ తొలి మాజీ ముఖ్యమం త్రి,వర్యులు కేసీఆర్,ఉమ్మడి నల్గొండ జిల్లా ముఖ్య నేతల సమావేశం సమావేశంలో,నెల 27న రగబోయే,రజతోత్సవ బహిరంగ సభకు పెద్ద ఎత్తున భువనగిరి నియోజకవర్గం నుండి తరలించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర,నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి కి సూచించడం జరిగింది.



***ప్రజా ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయిందని, ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు మాత్రమే కాకుండా, ఇవ్వని హామీలను సైతం అమలు***

***ఉచిత బస్సు, 500 రూపాయలకే ఎల్పీజీ కనెక్షన్, గృహజ్యోతి, రైతు భరోసా, రైతు భీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు***

***సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకం అని, అలాంటిది జగ్జీవన్ రామ్ జయంతి రోజున పేద దళిత మహిళ అరుణ ఇంట్లో భోజనం చేయడం సంతోషకరం***

***రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి***

***నార్కెట్ పల్లి మండలం, ఎల్లారెడ్డిగూడెంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి సన్న బియ్యం లబ్ధిదారు మేడి అరుణ ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం చేసిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి***

# సన్న బియ్యం పథకం
# పేదవాడి ఆత్మగౌరవ పథకం

నల్గొండ ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకం అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, ఎల్లారెడ్డిగూడెంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి సన్న బియ్యం లబ్ధిదారు మేడి అరుణ ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయిందని, అయితే ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు మాత్రమే కాకుండా, ఇవ్వని హామీలనుసైతం అమలు చేస్తున్నదని, ఉచిత బస్సు, 500 రూపాయలకే ఎల్పీజీ కనెక్షన్, గృహజ్యోతి, రైతు భరోసా, రైతు భీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తున్నామని, త్వరలోనే రాజీవ్ యువశక్తి పథకం కింద నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కింద నాలుగు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం ఇవ్వనున్నమన్నారు. వివరాలు6లో..



## పోలీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ తేజం మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

వివరాలు5లో..



## కాంగ్రెస్ పార్టీ వైఫల్యంతోనే పార్లమెంట్ లో వక్స్ బోర్డు బిల్లుకు అమోదం: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**వలిగొండ ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ వైఫల్యంతోనే బిజేపీ ప్రభుత్వం తెచ్చిన వక్స్ బోర్డు బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందింద నితెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం వలిగొండ మండలంలోని ఏదుళ్ల గూడెం గ్రామానికి చెందిన గూడూరు మోహన్ రెడ్డి (రిటైర్డ్ ఎస్ ఇ

వివరాలు5లో..



## శ్రీసీతారామ వసంత కళ్యాణ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలకు ఏర్పాటు పూర్తి

- ఘనంగా సీతారాముల కళ్యాణ వేడుకలు ప్రారంభం
- గీతా మందిరం నుండి అలంకార్ సెంటర్ వరకు ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):**శ్రీరామనవమి వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలోని అలంకార్ సెంటర్ లో శ్రీ సీతారామ వసంత కళ్యాణ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ వసంత కళ్యాణ మహోత్సవం,48వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం నుండి సోమవారం వరకు మూడు రోజుల పాటు నిర్వహించే వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను గీతా మందిరం నుండి అలంకార్ సెంటర్ లోని కళ్యాణ మండపం వరకు భక్తుల సీతారామ నామ స్మరణతో ఊరేగింపుగా తీసుకువచ్చారు.పోతుగంటి మనోహర్ మమత దంపతులచే సీతారామ కళ్యాణ వేడుకల ప్రారంభం సందర్భంగా కలశ స్థాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనంతరం కళ్యాణ వేడుకలకు మహిళలు పసుపు కొట్టే కార్యక్ర మాన్ని నిర్వహించారు.సాయంత్రం సీతారామ కళ్యాణ ఎదుర్కొలు మహోత్సవాన్ని నిర్వహించారు.నేడు అలంకార్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణ మండపం వద్ద సీతారాముల కళ్యాణా న్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహక కమిటీ తెలిపారు.సీతారామ కళ్యాణ అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందించనున్న ట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మీలా మహదేవ్, ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్, పెద్దిరెడ్డి గణేష్, కాసం జగన్, వీర్లపాటి రమేష్, పోతుగంటి మనోహర్, మహంకాళి రమేష్, మురారిశెట్టి శ్రీధర్, గుడిపాటి సురేష్, అనిల్, ఉదయ్, గుడిపాటి రమేష్,బూర్ల మధు,రామినేని శ్రీనివాస్,యామా రవి, వందనపు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి



**కోదాడ టౌన్,ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):**ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అని వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ, ఆర్డీవో సూర్యనారాయణ లు అన్నారు. శనివారం కోదాడ పిఎసిఎస్ పరిధిలోని తమ్మర, తొగర్రాయి గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వారు మాట్లాడారు.. దళారులను నమ్మి మోసపోవద్దు అని రైతులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న తనకు కేంద్రాల వద్ద రైతులు ధాన్యం అమ్మకాలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ముడిగా నరేష్ కుమార్, సామినేని నరేష్, ఇర్ల సీతారాం రెడ్డి, అమర నాయిని వెంకటేశ్వరరావు,కమతం వెంకటయ్య, పాల్గొన్నారు.

## పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరిగానే

# ఉచిత ప్రభుత్వ వైద్య సేవలు

- ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరిగానే ఉచిత వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తుంది
- రానున్న సంవత్సర కాలంలో అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులు కల్పిస్తాం
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 23.75 కోట్ల రూపాయలతో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రారంభం











**నల్గొండ ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రుల మాదిరిగానే ఉచిత వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 23.75 కోట్ల రూపాయలతో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రారంభించారు. రానున్న సంవత్సర కాలంలో అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులలో లివర్, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే 22 కోట్ల ఎల్ఓసిలు ఇవ్వడం జరిగిందని, ఉదయం ఎల్ఓసికి దరఖాస్తు చేసుకుంటే సాయంత్రంలోగా ఎల్ ఓ సి ఇస్తున్నామన్నారు. హైదరాబాద్, వరంగల్ తర్వాత అతిపెద్ద పట్టణాలలో నల్గొండ ఒకటని, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించడం జరిగిందని, గాంధీ, నీలోఫర్ తర్వాత ఎక్కువ ప్రసవాలు ఇక్కడ జరుగుతున్నాయని అన్నారు. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి, నార్కెట్పల్లి- అద్దంకి జాతీయ రహదారి ఉండడం క్రిటికల్ కేర్ యూనిట్ అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కేవలం సంవత్సర కాలంలో క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ఉన్నందున వసతులు కల్పించేందుకు అవకాశం ఉందని, మరో మూడు కోర్సులు మెడికల్ కళాశాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల క్రిటికల్ కేర్ యూనిట్లో అవసరమైన లిఫ్ట, వెంటిలేటర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి కార్పొరేట్ వైద్యం పొందలేరు కాబట్టే రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచిందని, అంబులెన్స్ సౌకర్యంతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆయన వెల్లడించారు. దేవరకొండ లాంటి మారుమూల గిరిజన ప్రాంతాలలో సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులలో అందించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ఆసుపత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆస్పత్రి వైద్యులు,ఇతర అధికారులు ,టి ఎస్ ఎం ఐ డి సి ఈ ఈ జైపాల్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా 50 పడకలతో అదునాతన సౌకర్యాలతో నిర్మించిన ఈ క్రిటికల్ కేర్ యూనిట్లో డయాలసిస్ యంత్రాలు, క్రిటికల్ కేర్ యంత్రాలు, అడ్వాన్స్డ మానిటరింగ్ యంత్రాలు, పేషెంట్ మానిటర్లు, 24/7 కేర్ యంత్రాలు ఉన్నాయని తెలిపారు.

# జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించాలి

- బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం
- బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి

**కోదాడ టౌన్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** అట్టడుగు వర్గాల అభ్యున్నతి, దేశాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ జగ్జీవన్ రామ్ అని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి అన్నారు. శనివారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కోదాడ కోర్టులో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులతో కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతవానికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించాలన్నారు. దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, ఎలక్షన్ ఆఫీసర్ పాలేటి నాగేశ్వరరావు, మేకల వెంకట్రావు, శరత్ బాబు, కృష్ణయ్య,



రాజయ్య, హనుమంతరావు, యశ్వంత్ రామారావు, వెంకటేశ్వర్లు, రామకృష్ణ,రహీం, మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఘనంగా రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి జన్మదిన వేడుకలు

**- మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):**రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి ఉన్నత విద్యను అభ్యసించారని, క్యాపిటల్ వన్ బ్యాంకు లో ఆసియా కు సీఇవో గా పనిచేశారని,సూర్యాపేట నియోజకవర్గం ప్రజలకు సేవలను అందించడానికి రాజకీయాల్లో కి వచ్చారని డిసిసి అధ్యక్షులు,రాష్ట్ర వ్యవసాయ కమీషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు.సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబం నాలుగు తరాల నుండి కాంగ్రెస్ పార్టీ కుటుం బం అని,రాంరెడ్డి దామోదర్ రెడ్డి తండ్రి,అన్నయ్య లు కాంగ్రెస్ పార్టీ లో పనిచేశారని, నేడు ఆయన కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి కూడ కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతున్నారని అన్నారు. ఎటువంటి పదవులు లేనప్పటికీ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ లోనే వున్నారని అన్నారు. సూర్యాపేట, తుంగతుర్తి రెండు నియోజకవర్గాలు రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి రెండు కళ్ల లాంటివని అన్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన తనకు తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ గా తనకు రెండు సార్లు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అవకాశం ఇచ్చారని, రెండు సార్లు సూర్యాపేట డిసిసి అధ్యక్షుడిగా పనిచేసే అవకాశం కల్పించారని, రాంరెడ్డి దామోదర్ రెడ్డి సామాజిక న్యాయం పాటించే నాయకుడని అన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సర్వోత్తమ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. సూర్యాపేట పట్టణంలో పలు వార్డులలో సర్వోత్తమ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, పెద్దగట్టు చైర్మన్ పోలబోయిన నర్సయ్య యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, చింతమల్ల రమేష్, వేములకొండ పద్మ, కుంభం రాజేందర్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, నాగుల వాసు, గడ్డం వెంకన్న, అన్నమయ్య రాము, రుద్రంగి రవి, ఆలేటి మాణిక్యం, రావుల రాంబాబు, గండూరి రమేష్ పాల్గొన్నారు.




# నూతన ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేయాలి

**- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2024 డీఎస్సీలో నూతనంగా నియామకం కాబడిన ఉపాధ్యాయులకు పాఠశాల నిర్వహణ సర్వీసు నిబంధనలు సెలవు నిబంధనల పై అవగాహన తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమానికి టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు హాజరై అవగాహన తరగతులను ప్రారంభించి మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన సమానమైన విద్యను అందించాలని ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలని తెలియజేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు రెండు జతల యూనిఫార్మ్స్ ను అందించాలని,మధ్యాహ్న భోజన చార్జీలను పెంచాలని,ఏజెన్సీలకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని,పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.నూతన పిఆర్సి రిపోర్టును వెంటనే ప్రకటించాలని పెండింగ్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం ఉపాధ్యాయులు సమాజం అనే అంశం పై సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్ ఉపాధ్యాయులకు బోధించారు.మధ్యాహ్నంరెండవ సెషన్ లో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆది మూలం వెంకట్ ఉద్యోగ ఉపాధ్యాయుల,సర్వీస్ నిబంధనలు,సెలవు నిబంధనల అంశాన్ని బోధించారు, నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో,నిజా యితీగా పనిచేసి భావిభారత పౌరులను తీర్చిదిద్దాలని సూచించారు.వృత్తి నిబద్ధత తో పాటు నిరంతర అధ్యయనం చేస్తూ సర్వీస్ అంశాల పట్ల అవగాహన కల్పించుకోవాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్, అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, కె,రణ భారతి, జిల్లా కోశాధికారి జి, వెంకటయ్య, తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి, క్రాంతి కుమార్, జిల్లా కార్యదర్శులు ఆర్, దామోదర్, బి, ఆడం, ఎం, నాగేశ్వరరావు, వి, రమేష్, సిహెచ్, రమేష్, డి,లాలు, కె, పాండురంగ చారి, కె, జ్యోతి, ఎం, రవీందర్, ఎన్, సాంబయ్య, డి, శ్రీనివాసచారి, చంద శ్రీనివాసరావు, ఆర్, శ్రీను, పి, అభినవ్, బి, ఆనంద్,టీ.కరుణాకర్ రెడ్డి ఏ సీనయ్య,రాం జీ,దయాకర్,ఎం. ఓంశీ,బి.పాపిరెడ్డి,బి.రమేష్,ఎం. యాదయ్య,కె.రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్

**- జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించాలి**

**- దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి**

**కోదాడ టౌన్, ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి):**బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు, భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిది ఏపూరి రాజు మాదిగ సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ ,సుధీర్ లు అన్నారు. శనివారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులతో కలిసి కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఉప ప్రధానిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్, టి ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కంభంపాటి శ్రీనివాస్ మాదిగ, ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి



వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, గంధం పాండు, గంధం బంగారు, పంది తిరపయ్య, కర్ల కాంతారావు, గుండెపంగు రమేష్, చీమ శ్రీనివాస్, గంధం రంగయ్య, నందిగామ ఆనంద్, కర్ల విజయరావు, ఏపూరి సత్యరాజు, ఎస్ కే బాజన్, బచ్చలకూరి నాగరాజు, భూక్య రవి నాయక్ ,ఏపూరి పర్వతాలు, మాదాసు బాబు, కర్ల విజయరావు, నాగరాజు, షాబుద్దీన్ ఖాన్ పుల్లయ్య గంధం రామకృష్ణ, కర్ల సుందర్ బాబు, గంధం జానీ, గంధం శీను, పాలడుగు సంజీవ్, రమేష్, కుడుముల రాంబాబు, పిడమర్తిబాబురావు, గోపి, కుక్కల కృష్ణ, యల్లయ్య, రుక్మిణి, సరిత, పద్మ,గీతా,రమేష్ పాల్గొన్నారు.

# కోదాడలో రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం

**శ్రీ కోదండ రామాలయ కళ్యాణ ప్రాంగణంలో రాములోరి కళ్యాణం నేడే**



**కోదాడ టౌన్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలో ప్రధాన దేవాలయమైన శ్రీ కోదండ రామ స్వామి వారి దేవస్థానము శ్రీరామనవమి వేడుకలకు ముస్తాబయింది. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న కోదండ రామాలయ కళ్యాణ ప్రాంగణము నందు లోక కళ్యాణం కొరకు ప్రతి సంవత్సరము జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం జరుపటకు ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగయ్య నాలుగవతరమైన నాగు బండి రఘురామ్, సాయి ఆశ్రిత దంపతుల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తుల కొరకు నీడ పందిళ్లు, చల్లని తాగునీరు, పానకము, తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించవలసిందిగా కోరారు. కాగా ఇట్టి ఏర్పాట్లకు సహకరించిన మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మున్సిపల్ సిబ్బందికి,నిర్వాహకులకు ఆలయ ధర్మకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం...



**హాలియా,ఏప్రిల్5(ప్రజా జ్యోతి)** స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉప ప్రధానమంత్రి డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శనివారం మున్సిపల్ ఆఫీసు ఎదురుగా ఉన్న విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయ వేత్త,సంఘసంస్కర్త, దళితుల అభ్యున్నతికి పాటుపడ్డారని అన్నారు. విద్యాభివృద్ధికి కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,ఎస్ ఐ.సతీష్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్,పిల్లి ఆంజనేయులు, గొర్ల ఈదయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భానుచందర్ రెడ్డి, చెరుపల్లి ముత్యాలు,ప్రసాద్ నాయక్,సోమశేఖర్,వర్కాల శ్రీనివాసరెడ్డి,నకిరేకంటి సైదులు, ఎడవల్లి రంజిత్,రాంబాబు,సైదులు గౌతమ్,గార్లపాటి మధు,బూడిద ఏసు,పోలే మధు,కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని దరఖాస్తుల స్వీకరణ



**నాంపల్లి, ఏప్రిల్,05(ప్రజా జ్యోతి):**భారతీయ జనతా పార్టీ గ్రామశాఖల ఆధ్వర్యంలో మండలంలోని ముష్టిపల్లి, గానుగుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వృద్దులకు ఆసరా రూ. 2000 నుండి రూ 4000 వికలాంగులకు రూ. 3000 నుండి రూ 6000లకు పెంచాలని, మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా రూ 2500 ఇవ్వాలని బిజెపి మండల అధ్యక్షుడు దాచేపల్లి నరసింహ పేర్కొన్నారు .కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 16 నెలలు గడిచినప్పటికి నెరవేర్చలేదు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజల ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు దరఖాస్తుల ఉద్యమం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ళ గిరి, పానగంటి మహేష్, నాంపల్లి శంకర్, మునగాల శ్రీశైలం, కశమళ్ళ నరసింహ, నాంపల్లి శంకర్,బలరాములు, వెంకన్న, అరగంటి సైదులు, వంశీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు పకీరు కొండల్ రెడ్డి



**భువనగిరి,రూరల్ ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డినూతనంగా ప్రవేశపెట్టిన పేద,మధ్య తరగతి,కుటుంబాలకు సన్న బియ్యం పంపిణి కార్యక్రమం భువనగిరి శాసన సభ్యులు, కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణి,కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దేశంలోనే సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్టం తెలంగాణ రాష్టం, ప్రజా ప్రభుత్వం రాష్టంలో ప్రతి పేద,మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం,జరిగే విదంగా ఈరోజు ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అనడానికి నిదర్శనం అని జిల్లా నాయకులు పక్కిరు కొండల్ రెడ్డి అన్నారు.ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ ఎర్ర, శ్రీరాములు, మాజీ ఉప సర్పంచ్ విఠల్ వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు సల్ల పాండు,దోనగిరి వేణు,నితిన్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర మహేష్ శ్రీనివాస్, వినయ్, మహేష్,నరసింహ,చిన్న అంజయ్య, జంగయ్య మల్లేశం,జహంగీర్, శివ రమేష్,వంశీ, అఖిల్,రేషన్ షాపు డీలర్ మంజుల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పాటి వరుణ్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నిత్యా అవసర సరుకులు పంపిణీ




**చిట్యాల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి)** చిట్యాల మాజీ కో ఆప్షన్ సభ్యుడు పాటి మాధవరెడ్డి అరుణ దంపతులు వారి కుమారుడు పాటి వరుణ్ రెడ్డి జన్మదినం సందర్భంగా పలువురికి బియ్యం,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న చిట్యాలకు చెందిన రామదాసు కి 25కిలోల బియ్యం, రూ.1000 నగదు నీ అందజేశారు. అనంతరం నార్కెట్ పల్లిలోని ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధ మహిళలకు 25 కిలోల బియ్యం, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చిట్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్, కార్యదర్శి రేగులగడ్డ నరసింహ గౌడ్, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు వరకాంతం భాస్కర్ రెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, ఏనుగు క్రాంతిరెడ్డి, గంగాపురం భాస్కర్ గౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, బాలగోని రాజు గౌడ్, పంతంగి కరుణాకర్ గౌడ్, నల్ల మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు



**నాంపల్లి,ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):**మండలంలోని కేతపల్లి గ్రామంలో పర్వత శిఖరంపై వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి 15వ బ్రహ్మోత్సవాలు ఈనెల 6న ఆదివారం నుంచి 7న సోమవారం వరకు అత్యంత వైభవంగా నిర్వహించబడునని ఆలయ పూజారి సదా శివ శర్మ, స్థానిక పెద్దలు వెల్లడించారు. ఈనెల 6న ఉదయం 11గంటలకు స్వామివారి కళ్యాణ మహొత్సవం, 7న ఉదయం 7గంటల 30 నిమిషాలకు రథోత్సవం జాతర బ్రహ్మోత్సవాలు, 9గంటల 30 నిమిషాలకు శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించబ డతాయని తెలిపారు. గత 15ఏళ్ల నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహి ాస్తున్నట్లు, కోరిన కోరికలు తీర్చే శ్రీ సీతారామచంద్ర స్వామి అని వినికిడి. ..భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను వీక్షించి, విజయవంతం చేయాలని కోరారు.

# జిల్లా కలెక్టర్ హనుమంత రావు ని ఘనంగా సన్మానించిన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్




**భువనగిరి,ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో దేశ ఉప ప్రధాని గొప్ప సంఘసంస్కర్త,బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి సందర్భంగా పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ షెడ్యూల్,కులాల అభివృద్ధి శాఖ వారు నిర్వహించిన కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించిఈ సందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, మహాత్మా జ్యోతిబా పూలే బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ కన్న కలలు వారి ఆశయాలను చూత తప్పకుండా జిల్లా కలెక్టర్ అనునిత్యం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల చెందిన ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులను అనునిత్యం ప్రోత్సహిస్తూ వసతి గృహాలలో చదువుకుం టున్న విద్యార్థిని విద్యార్థులకు వాళ్లకు,కావాల్సిన మౌలిక వసతులు ప్రభుత్వ పరంగా అందిస్తున్నఆహారం పట్ల మెనూ ప్రకారం పెట్టిపిస్తూ స్టడీ మెటీరియల్ అందిస్తూ విద్యార్థిని విద్యార్థులకు అనేక విధాలుగా,ప్రోత్సాహాలు అందిస్తున్నందుకు వారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది ముఖ్యంగా పేదలు అనారోగ్యాలకు ప్రవేట్ ఆసుపత్రులలోకి వెళ్లి వైద్యం చేసుకోలేని నిరుపేదలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించడం కోసం జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులు సందర్శిస్తూ పేద ప్రజలకు అందిస్తున్న వైద్యం పట్ల పరిశీలిస్తూ ప్రభుత్వ పరంగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే పేద రోగులకు కావలసిన మెడికల్ టెస్టులను కూడా చేపిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే గర్భిణీ స్త్రీలకు డెలివేలు చేపించుకునే విధంగా ఎంతో ద్రోధ పడుతున్నాడని ప్రమోద్ కుమార్,జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు గారిని బాబు జగ్జీవన్ రామ్ గారు జయంతి వేడుకలలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకూరి ప్రకాష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మనువాదానికి వ్యతిరేకంగా జరిగే సభలను జయప్రదం చేయండి

**- కొండమడుగు నర్సింహా**




**భువనగిరి,ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి)** ఏప్రిల్ 11 నుండి 14 వరకు మనువాదానికి వ్యతిరేకంగా " రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం నినాదంతో గ్రామ గ్రామాన సభలు,సమా వేశాలను జయప్రదం చేయండి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.ఈనెల,11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి నుండి,14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు మనువాదానికి వ్యతిరేకంగా "రాజ్యాంగ హక్కులను కాపాడు కుందామనే "నినాదం గ్రామ గ్రామాన సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సభలు సమావేశాలు, సదస్సుల ద్వారా ప్రచారాలను నిర్వహిం చాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అన్నారు.శనివారం సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడు తూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం,అధికారం చేపట్టిన ఈ పది సంవత్సరాల కాలంలో రాజ్యాంగం,రాజ్యాంగంలో ఉన్న పౌరుల హక్కులను మత స్వేచ్ఛను,ప్రజాస్వా మ్యాన్ని ,లౌకిక తత్వాన్ని ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసి చట్టంలో ఉన్న ముఖ్యమైన వాటిని ఎత్తివేసి మనువా దాన్ని,సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకురావాలనే నీచమైన ఆలోచనలను బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని,ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు.ఎంతో చరిత్రగల్ల భారతదేశం భిన్నమతాలకు,భిన్న సంస్కృతులకు నిలయంగా ఉన్నదని ఆనాడు మహాత్మ జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మహానుభావులు కులవివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా అందరూ సమాన హక్కులను పొందాలని,అన్నారు.అనంతరం బార్ ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షుడిని సన్మానించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం భువనగిరి మండల పూర్వపు కార్యదర్శి,ఐలు యాదాద్రి భువనగిరి,జిల్లా సహాయ కార్యదర్శి అనాజిపురం,గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ బొల్లెపల్లి కుమార్,భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా గెలుపొం దిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం అన్నంపట్ల కృష్ణ,కొండ అశోక్ కొండమడుగు నాగమణి మండల,కమిటీ సభ్యులు బొల్లెపల్లి లీల,అబ్దుల్లాపురం వెంకటేష్, కొండపురం యాదగిరి,మధ్యపురం బాల్ నర్సింహ,కళ్లెం లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి



**మల్లేపల్లి, ఏప్రిల్ 05,(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డినూతనంగా ప్రవేశపెట్టిన పేద,మధ్య తరగతి,కుటుంబాలకు సన్న బియ్యం పంపిణి కార్యక్రమం దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని కోలు ముంతలు పహాడ్ గ్రామపంచాయతీలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణి,కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దేశంలోనే సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్టం తెలంగాణ రాష్టం, ప్రజా ప్రభుత్వం రాష్టంలో ప్రతి పేద,మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం,జరిగే విదంగా ఈరోజు ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అనడానికి నిదర్శనం అని టీపీసీసీ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణు రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ మాడుగుల లక్ష్మి యాదగిరి, బంజారాసంగం అధ్యక్షులు లాలు నాయక్, మాజీ ఎంపీటీసీ రాణి రాజు నాయక్,రామావత్ భాస్కర్ నాయక్, వస్కుల యాదయ్య, వస్కుల వెంకటయ్య,బొడ్డుపల్లి దసరథ, రామావత్ బాలునాయక్, నాయక్ బాలు, బొడ్డుపల్లి బాబు,రామావత్ పాండు నాయక్, డీలర్ విజయ్ కుమార్,గ్రామ వార్డు సభ్యులు మరియు గ్రామ సభ్యులు తదితరులు విచ్చేసి లబ్ధి దారులకు సన్నబియం అందించటం జరిగింది.



## ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి

**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)**శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కనుకుంట్ల యాదగిరి కూరెళ్ళ అనిల్ గట్టు శేఖర్ కదిరి దశరథ కూరేళ్ల విద్యాసాగర్ గట్టు రాజు వేముల గణేష్ సూరారం క్రాంతి మేడ నర్సింగరావు హైమత్ పవన్ మనోజ్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వైఫల్యంతోనే పార్లమెంట్ లో వక్స్ బోర్డు బిల్లుకు అమోదం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**వలిగొండ ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ వైఫల్యంతోనే బిజేపీ ప్రభుత్వం తెచ్చిన వక్స్ బోర్డు బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందిందనితెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం వలిగొండ మండలంలోని ఏదుళ్ల గూడెం గ్రామానికి చెందిన గూడూరు మోహన్ రెడ్డి (రిటైర్డ్ ఎస్ ఇ నీటిపారుదల శాఖ) ఏర్పాటుచేసిన సంతాప సభలో వారు స్థానిక మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్లరామకృష్ణారెడ్డిలతో కలిసి పాల్గొని మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ముస్లీం మైనార్టీల పట్లచిత్తశుద్ధి లేదని, బీజేపీ ప్రభుత్వం వర్ఫ్ బోర్డు చట్టాని సవరణలు చేస్తు ప్రవేశ పెట్టిన వక్స్ బోర్డు బిల్లు సందర్భంగా పార్లమెంట్లో రాహుల్‌గాంధీ నోరు మెదపలేదని, ప్రియాంక గాంధీ లాంటి వారికి పార్లమెంట్ కు రావడానికి తీరిక రాలేదని, ఓట్లప్పుడు పెద్ద పెద్ద మాటలుచెప్పి వక్స్ బోర్డు బిల్లు విషయంలో పల్లెత్తు మాట మాట్లాడలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ 30 కోట్ల మంది మైనార్టీల పక్షాన వక్స్‌బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా పోరాడుతుందని తెలిపారు. అనంతరం టేకులసోమారం కు చెందిన పనుమటి జంగారెడ్డి కి చెందిన ఎండినపంటపోలాలను పరిశీలించి ఆవేదన చెంది రైతులతో మాట్లాడుతూ ప్రకృతి తెచ్చిన కరువుకాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువని, కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల గోస పట్టదని, పంటలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.రైతుల సంక్షేమాభివృద్ధికి గూడూరు మోహన్ రెడ్డి చేసిన సేవలు అభినందనీయంరిటైర్డ్ నీటిపారుదల ఎస్ఇ గూడూరు మోహన్ రెడ్డి 2008-07 సంవత్సరంలో శ్రీ వెంకటేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా600 ఎకరాలకు సాగునీరందించే పథకానికి శ్రీకారం చుట్టి ఎదుళ్ల గూడెం గ్రామ రైతులకు నిరంతరాయంగా సాగునీరందించి రైతులుఅభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేశారని, రైతుల కోసం స్వంత నిధులతోపాటు తన భూమిని కూడా దానమిచ్చి శ్రీ వెంకటేశ్వరఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతుల సాగునీరందించిన ఆయన సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ఈఈలు శ్యామసుందర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సత్తిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మ వెంకట్రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్, పనుమటి మమత నరేందర్ రెడ్డి, దేగల పాండరి, ఎండి అఫ్రోజ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన యువ తేజం మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

### యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి
### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్
### 6497 మంది పైగా నిరుద్యోగ యువతి యువకులు హాజరు
### ఉద్యోగాలకు ఎంపిక అయన 3033 యువతకు నియామక పత్రాలు అందజేత



**నల్గొండ ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి ప్రతినిధి):** చదువుకున్న యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉపాధి వైపు తీసుకువెళ్లాలన్న లక్ష్యంతోనే జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో యువ తేజం కార్యక్రమం ద్వారా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందనీ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాకు 6497 మంది నిరుద్యోగ యువతకు వచ్చారని, వీరందరికీ 132 వివిధ కంపెనీల హెచ్. ఆర్ ల ద్వారా ఇంటర్వ్యూ లు నిర్వహించి మొత్తం 3033 మందినీ ఎంపిక కాగా ఎల్. ఐ. సి ద్వారా పార్ట్ టైం పద్ధతిలో మరో 400 మందిని ఎంపిక చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు ఎక్కువగా 45 వేల జీతానికి ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని అన్నారు. కనీసం వేతనం15000 రూపాయలు తగ్గకుండా ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని అన్నారు.ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ జాబ్ మేళా ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారు మొదటి ఉద్యోగం అని తేలికగా తీసుకోకుండా, కష్టపడి పని చేయాలని, రానివారు నిరాశ పడవద్దు అని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మూడు నెలల క్రితం యువతేజం అనే కార్యక్రమాన్ని ప్రారంభించి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా ఏర్పాటు, యువతకు కబడ్డీ పోటీలు లాంటి అనేక కార్యక్రమాల నిర్వహిస్తున్నామని తెలిపారు. యువతీ యువకులు తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగాలు చేసుకొని కుటుంబానికి అండగా నిలబడాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో హాజరైన వారందరికీ కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో భోజన సదుపాయం కల్పించడం పట్ల రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ జాబ్ మేళాను విజయవంతం చేయుటకు కృషి చేసిన ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, సిఐలు, ఆర్.ఐలను,ఎస్.ఐలు, జాబ్ కో-ఆర్డినేటర్ రవి తేజ, తదితరులను జిల్లా ఎస్పీ అభినందించారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



**చిట్యాల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి)**బీభారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ పట్టణంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్, చిట్యాలలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,పెద్దకాపర్తి మాజీ ఎంపి చైర్మన్ కాటం వెంకన్న,ఎలికట్టే లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,ఉరుమడ్లలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,పట్టణంలో బిజెపి మండల అధ్యక్షుడు గుండాల నరేష్ లు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న మల్లయ్య, మాజీ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ బోడ స్వామి, మాజీ ఎంపిటిసి ఎద్దుల పూరి కృష్ణ, ఏఎంసి డైరెక్టర్ కోనేటి యాదగిరి,కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, పల్లపు బుద్ధుడు, ఏం ఆర్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసడెంట్ చేకూరి గణేష్,బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్, చికిలం మెట్ల అశోక్,ఏల్ల మల్లేష్, సిలివేరు శేఖర్,పోకల యేసు రత్నం, దేశపాక రాజేష్, జిట్ట బిక్షం, గంటేపాక స్వామి, దాసరి వెంకన్న, మంచాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీత రామ కళ్యాణం జరపాలి : సద్ది వెంకట్ రెడ్డి

### శ్రీ లక్ష్మి నరసింహ స్వామి అఖండ జ్యోతి యాత్ర రాష్ట్ర చైర్మెన్



**భువనగిరి,ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి)** ఈ నెల 6 న శ్రీ రామ నవమి సందర్భంగా ప్రతి విధి విధి ప్రతి దేవాలయంలో శ్రీ సీత రాముల కళ్యాణం ఘనంగా జరుపాలి అని అఖండ జ్యోతి యాత్ర చైర్మెన్ సద్ది వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు సావర్కర్ చౌరస్తా లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారామ స్వామి కళ్యాణం ఏర్పా ట్లను గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్న పురం శ్రీశైలం తో కలిసి పర్యవేక్షించి మాట్లాడుతూ అన్న తమ్ముల బంధం,తల్లి తండ్రుల ఆజ్ఞ భార్య భర్తల బంధం ధర్మ పరిపాలన గురించి రాబోయే రోజుల్లో గుర్తు ఉండాలి.అంటే సీతా రామ కళ్యాణం ప్రతి ఇంటి ఇంటి వీధి వీధి లో దేవాలయాలలో జరపాలి అని భువనగిరి హైదరాబాద్ చౌరస్తా,గణేష్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షుల,దేవంకొండ నర్సింహ చారి ఆధ్వర్యంలో శ్రీ సీతారామ,కళ్యాణం జరపటం అత్యంత సంతోషకరమైన విషయం అని కళ్యాణం లో ప్రతి ఒక్కరు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలొ సాల్వేర్ శ్రీనివాస్,కరిపే నర్సింగ్ రావు, కాల్యా నాగరాజు నేమూరి అశోక్ గౌడ్,తాటి పెల్లి రవీందర్,కురేళ్ల రామాచారి కుంచం రాజు,సింగనబోయిన సత్యనారాయణ,ఎదుగని సంతోష్, ఇటిక్యాల దేవేందర్ హిరేకర్ నాగరాజు,నరేష్ రాంప్రసాద్,బోయిని వెంకటేష్ పాల్గొన్నారు.

## శ్రీ అరవింద మాత ధ్యాన మందిర 53వ వార్షికోత్సవాలు

### కబడ్డీ పోటీలో విజేతగా నల్గొండ జట్టు



**గరిడేపల్లి,ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో శ్రీ అరవింద మాత ధ్యాన మందిర 53వ వార్షికోత్సవాల సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించారు.కబడ్డీ పోటీలో మొదటి విజేతగా నల్గొండ 12 వ బెటాలియన్ పోలీస్ టీం, మల్లారెడ్డిగూడెం జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ రెండు,ఖమ్మం జిల్లా చెరువు మాదారం మూడు,రాజాపేట టిజిఎస్డబ్ల్యూఆంఎస్ స్పోర్ట్స్ అకాడమీ నాలుగు, హైదరాబాద్ ఓయూ క్యాంపస్ ఐదు,హుజూర్నగర్ ఆరు, కందిబండ గణపవరం ఏడు, కల్లూరు ఎనిమిది వ స్థానంలో గెలుపొందినట్లు నిర్వాహకులు మోర్తాల నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుందరి నాగేశ్వరావు,ఆర్గనైజర్స్ సంఘాల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం
# పేదవాడి ఆత్మగౌరవ పథకం

ప్రజా ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయిందని, ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు మాత్రమే కాకుండా, ఇవ్వని హామీలను సైతం అమలు ఉచిత బస్సు, 500 రూపాయలకే ఎల్పీజీ కనెక్షన్, గృహజ్యోతి, రైతు భరోసా, రైతు భీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకం అని, అలాంటిది జగ్జీవన్ రామ్ జయంతి రోజున పేద దళిత మహిళ అరుణ ఇంట్లో భోజనం చేయడం సంతోషకరం

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నార్కెట్ పల్లి మండలం, ఎల్లారెడ్డిగూడెంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి సన్న బియ్యం లబ్ధిదారు మేడి అరుణ ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం చేసిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




**నల్గొండ ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకం అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, ఎల్లారెడ్డిగూడెంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి సన్న బియ్యం లబ్ధిదారు మేడి అరుణ ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయిందని, అయితే ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు మాత్రమే కాకుండా, ఇవ్వని హామీలనుసైతం అమలు చేస్తున్నదని, ఉచిత బస్సు, 500 రూపాయలకే ఎల్పీజీ కనెక్షన్, గృహజ్యోతి, రైతు భరోసా, రైతు భీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తున్నామని, త్వరలోనే రాజీవ్ యువశక్తి పథకం కింద నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కింద నాలుగు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం ఇవ్వనున్నమన్నారు. సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకం అని, అలాంటిది జగ్జీవన్ రామ్ జయంతి రోజున పేద దళిత మహిళ అరుణ ఇంట్లో భోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు. నిజమైన తెలంగాణ పేదవాడు కలల కన్న తెలంగాణ ఇదేనని ఆయన తెలిపారు. ఇప్పటివరకు దొడ్డు బియ్యం ఇస్తే వాటిని పాలిష్ చేసి తిరిగి రీసైకిలింగ్ చేసి మిల్లర్లు అమ్ముతున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉగాది రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా హుజూర్నగర్ నుండి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, 3 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. తాము 21 లక్షల మంది పేర్లను రేషన్ కార్డులలో కొత్తగా చేర్చడం జరిగిందని, మరో 21 లక్షలు చేర్చనున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హాయములో బ్రాహ్మణ వెల్లెముల పథకాన్ని మూలన పెట్టిందని, పదేళ్లలో నత్త నడక నడిచిన బ్రాహ్మణ వెల్లేముల కు 100 కోట్ల రూపాయలను కేటాయించి బ్రాహ్మణ వెల్లేములకు నీటిని తీసుకురావడం జరిగిందన్నార. తమ ప్రభుత్వ హాయంలో పేదల కళ్ళలో సంతోషం కనబడుతున్నదని అన్నారు. చిన్నతనంలో తాను కూడా కింద కూర్చుని ఇలాగే భోజనం చేశానని ,తమ ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా చూస్తుందని, కులమతాలకు అతీతంగా అందరూ మంచి చదువులు చదువుకోవాలని యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అణగారిన వర్గాల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని చెప్పారు. రాబోయే కాలంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం నిర్మించి ఇవ్వనున్నదని, ముందుగా ప్లాట్లు ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇస్తుందని, ప్లాట్లు లేని వారికి స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఆదివారం నిర్వహించనున్న శ్రీరామనవమి సందర్భంగా ఆయన రాష్ట్ర, జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, నార్కెట్ పల్లి తహసిల్దార్, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**హాలియా,ఏప్రిల్5(ప్రజా జ్యోతి)**భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్118 జయంతి వేడుకలు హాలియా పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలవ ాలలు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడు సు సైదిష్ మాదిగ,మండల అధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్ మాదిగ,మంద గౌత మ్,మేడేపల్లి మోహన్ రావు, బూడిద విజయ్,నకిరేకంటి సైదులు మాదిగ, కూర వెంకటయ్య, రావులపాటి రవిశంకర్,ఎడవల్లి రంజిత్,యేసు రాజు,సేలం రాజు, గోవర్ధన్,రావులపాటి ఎల్లయ్య, బరపాటి సైదులు,శేఖర్,సైదులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్లో అగ్ని ప్రమాదం

**- తృటిలో తప్పిన తప్పిన పేను ప్రమాదం**


**- కాలిపోయిన కార్లు మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్న పోలీసులు**



**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్లో శనివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం బయట వ్యక్తులు చెత్తను తగలబెడుతున్న క్రమంలో స్టేషన్లోని సీజ్ చేసిన కార్లకు చెత్త నుండి గాలికి వచ్చిన నిప్పురవ్వలతో కార్లకు అంటుకోవడంతో కార్లకు మంటలు చెలరేగి కాలిపోయాయి. స్పందించిన పోలీసులు ఫైర్ సిబ్బందితో మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు.వివిధ నేరాల్లో పట్టుబడిన వాహనాలు అగ్నికి దగ్ధం అయినాయి.గుర్తు తెలియని వ్యక్తులు చెత్తను కాల్చేందుకు నిప్పు పెట్టడంతో గాలి వాటానికి వాహనాలకు నిప్పు రవ్వలు అంటుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్టేషన్ యార్డులో ఉన్న మూడు ఆటోలు, ఒక సుమో, ఒక కారు, ఒక ట్రాలీ పాక్షికంగా దగ్ధమైనాయి. దీంతో టౌన్ పోలీసులు అగ్నిమాపక సిబ్బంది కలిసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సమీపంలో పెట్రోల్ బంక్ ఉండటం మంటలు అదుపులోకి రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే స్పందించిన ఎస్సై రంజిత్ రెడ్డి తన సిబ్బంది తో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

## ఘనంగా సీతారామచంద్రస్వామి వారికి అష్టోత్తర శతఘటాభిషేకం





**సూర్యాపేట టౌన్,ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):**శ్రీ సీతారామ కళ్యాణ సహిత వసంత నవరాత్రి ఉత్సవములు పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరములో శనివ ారం 73వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి అష్టోత్తర శతఘటా భిషేకం ఘనంగా నిర్వహించ ారు.ఈ సందర్భంగా మందిర అర్చకులు ధరూరీసింగరాచార్య లు రాఘవాచా ర్యులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీరామ అష్టోత్తర నామార్చనతోపాటు ఎదుర్కొల్లు మహోత్సవం నిర్వహించాంు.సాయంత్రం సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ తలంబ్రాలు మహిళలతో కలిపించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్,మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాంటిస్సోరి హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు






**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరి హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని జీవీవీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ రణబోతు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలని అన్నారు.చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు.విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించే వరకు విశ్రమించవద్దని అన్నారు.ఆ పాఠశాలలో చదివి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు.చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డాక్టర్ భూమిరెడ్డి,డాక్టర్ నారాయణరావు, మారం లింగారెడ్డి, బ్రహ్మానందరెడ్డి ధనేశ్వరరావు,మోటివేటర్ పూర్ణ శశికాంత్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సుజాత రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల కోసం కృషి చేసిన మహా నేత బాబు జగ్జీవన్ రామ్

## -ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 05,( ప్రజాజ్యోతి ):** బడుగుల కోసం కృషిచేసిన మహానేత భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). బాబూజీ 118వ జయంతి సందర్భం గా శనివారంమిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ తో కలిసి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మన మాజీ ఉప ప్రధాని బాబాజీ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వ్యక్తి అన్నారు. అతి చిన్న వయ సులో కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించి,35 సంవత్స రాలు కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎక్కువ కాలం మంత్రి పదవి చేసిన ఏకైక నాయకుడు అని అన్నారు.ఆనాటి స్వతంత్ర ఉద్యమం నుంచి వారు నిత్యం బడుగు బలహీన వర్గాల తరుపున పోరాడు తూ ఎంతో మందికి స్ఫూర్తి ని ఇచ్చారన్నారు. దాదాపు 45 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కి తమ సేవలు అందించి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులుఅయ్యారని అన్నారు . దళితులకు ఓటు హక్కు కోసం ముందుండి పోరాడిన మహానేత బాబాజీ అన్నారు. హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారని అన్నారు. అలాంటి మహనీయుని



జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించడం, వారిని స్మరించుకోవడం అదృష్టంగాభావిస్తున్నామని అన్నారు. ఆ మహనీయుడి స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిరుమర్రి లింగయ్య, ధీరావత్ స్కైలాబ్ నాయక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి పట్టణ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, బెజ్జం సాయి, సిద్దూ నాయక్ కాంగ్రెసు నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం గొప్ప వరం

## -మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**హుజూర్ నగర్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల అందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం ఒక గొప్ప వర మని హుజూర్ నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, 14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలపుడి యోహాన్ అన్నారు. శనివారం పట్టణంలోని 14 వ వార్డులో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి వార్డు ప్రజలు పాలాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేద రేషన్ కార్డుదారులందరికీ శ్రీమంతులు తినే బియ్యాన్ని పేదలకు అందిస్తున్నందున ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా సబ్సిడీ గ్యాస్, ఫ్రీ కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఒక్కరికి 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య బీమా, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలందరూ పండుగ వాతావరణం లాగా ప్రతిరోజు ఆనందంతో సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో, దుగ్గి సైదులు, కోలపుడి కాంతయ్య, కొల్లపూడి ప్రవీణ్, వేముల నరేష్, కుడితిట్టి నిఖిల్, మువ్వ బాబు, మువ్వా నరేష్, కాటా గోపి, జగదీష్, ఇస్మాయిల్, లడ్డు. కుడుతొట్టి ఏసు, ఎడవెల్లి వీరబాబు, కష్టాల సైదులు, సలిగంటి గణేష్, మామిడి అశోక్, రాధా, కాంతమ్మ, మంగమ్మ, కే జ్యోతి, విజయ, వెంకమ్మ, సుధాకర్, పుష్పమ్మ, సంధ్య, సరోజన, మాణిక్యమ్మ, పద్మ, కమల, శ్రీవిద్య, రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాటనిలుపుకున్న సర్కార్ కు మనసారా అభినందనలు

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కృషి గొప్పదంటూ
## - అమాత్యుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన వై టి పి ఎస్ నిర్వాసితులు



**దామరచర్ల, ఏప్రిల్ 05,( ప్రజాజ్యోతి ):** రాష్ట్రానికి వెలుగులు పంచేందుకు ఏర్పాటు చేసే భారీ ప్రాజెక్టు కోసం... విలువైన తమ భూములు,ఇళ్ళు కోల్పోయాము... అప్పటి ప్రభుత్వం హామీలు నమ్మి ఊర్లే ఖాళీచేశాము...కానీ దశబ్దకాలం గడిచినా హామీలు నెరవేర్చడం లో గత ప్రభుత్వం విఫలం అయ్యింది. ఏడాది క్రితం ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ ) మా సమస్య




తీరుస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వాన్ని ఒప్పించారు... 112 మందికి కొలువులు ఇప్పించారు అంటూ ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బైన మండలంలోని రెండు గ్రామాల ప్రజలు శనివారం మండల కేంద్రమైన దామరచర్లకు చేరుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 2015లో అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి నమ్మి భూములు ఇల్లులు ఇవ్వడం జరిగినదని, 2023 దాకా గత ప్రభుత్వం ఇదిగో అదిగో అని కాలా యాపన చేసుకుంటూ గడిపారన్నారు.వారి పార్టీ నాయకులకి, కార్యకర్తలు కాంట్రాక్టులు ఇచ్చి న్యాయం చేసుకున్నారు కానీ భూములు ఇళ్లు వచ్చిన రైతులకి నిరుద్యోగులకి న్యాయం చేయలేకపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంఏర్పడితే మాకు న్యాయం జరుగుతుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చెప్పారని, హామీ ఇచ్చిన మాటనే నిలబెట్టుకుని 112 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం అభినందనీయమన్నారు. ప్రత్యేకంగా మనస్ఫూర్తిగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు కృతజ్ఞత తెలుపుతున్నామన్నారు.మిగతా దామరచర్ల మండల ప్రజలకు నిరుద్యోగ స్థానికులకు యువతి, యువకులకు ప్రతి ఒక్కరికి న్యాయం జరుగాతుందనే నమ్మకం ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మోదుగులకుంట, కపూర్ తండా గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ప్రజాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)** చత్తీస్గడ్ లో ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని ఏప్రిల్ 8న హైదరాబాదులో సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ప్రజా ధర్నాలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణంలో ప్రజాధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్తీస్గడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, గోరుగంటి నవీన్ , ఎరుకంటి మహేష్ పగడాల సతీష్ ,సురేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భాజపా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి - బొలిశెట్టి కృష్ణయ్య



**చింతలపాలెం ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :** భాజపా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య అన్నారు. చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో నిర్వహించిన మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 6 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రతి కార్యకర్త తమ బూత్ వద్ద బీజేపీ జెండాను ఎగరవేయాలని, అదేవిధంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలు, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. జమిలి ఎన్నికలు, వక్ఫ్ బోర్డ్ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచేలా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల అధ్యక్షులు పత్తిపాటి విజయ్, మేళ్లచెరువు మండల అధ్యక్షులు గుండెబోయిన వీరబాబు, రేవూరు మాజీ సర్పంచ్ తుమ్మల శీను, కేత శీను, లింగరాజు యాదవ్, నరసింహారావు, కొంకాయల మస్తాన్ రెడ్డి, బండారు నాగరాజు, కొమ్ము రమేష్, మామిడి వెంకటేశ్వర్లు, గురు స్వామి, వినోద్, సాలె గోపి, వేముల శీను, భార్గవ్, రామకృష్ణ, రాంబాబు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావు కు ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**భువనగిరి,ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి సందర్భంగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా,నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి,అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మాజీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ మరియు మండల,అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మోత్కు పల్లి సైదులు,సూరజ్ తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పేదవాడి ఆత్మగౌరవ ప్రతీక:మంత్రి కోమటిరెడ్డి

### ఇచ్చిన హామీలే కాదు ఇవ్వని హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### పేదవాడు కలలు కన్నా తెలంగాణ ఇదే



**నార్కట్ పల్లి ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి)** నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, ఎల్లారెడ్డిగూడెంలో రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి సన్న బియ్యం లబ్ధిదారు మేడి అరుణ ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయిందని, అయితే ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు మాత్రమే కాకుండా, ఇవ్వని హామీలనుసైతం అమలు చేస్తున్నదని, ఉచిత బస్సు, 500 రూపాయలకే ఎల్పీజీ కనెక్షన్, గృహజ్యోతి, రైతు భరోసా, రైతు భీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తున్నామని, త్వరలోనే రాజీవ్ యువశక్తి పథకం కింద నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కింద నాలుగు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం ఇవ్వనున్నమన్నారు. సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకం అని, అలాంటిది జగ్జీవన్ రామ్ జయంతి రోజున పేద దళిత మహిళ అరుణ ఇంట్లో భోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు. నిజమైన తెలంగాణ పేదవాడు కలల కన్న తెలంగాణ ఇదేనని తెలిపారు. ఇప్పటివరకు దొడ్డు బియ్యం ఇస్తే వాటిని పాలిష్ చేసి తిరిగి రీసైకిలింగ్ చేసి మిల్లర్లు అమ్ముతున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉగాది రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా హుజూర్నగర్ నుండి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, 3 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. తాము 21 లక్షల మంది పేర్లను రేషన్ కార్డులలో కొత్తగా చేర్చడం జరిగిందని, మరో 21 లక్షలు చేర్చనున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హాయములో బ్రాహ్మణ వెల్లెముల పథకాన్ని మూలన పెట్టిందని ,పదేళ్లలో నత్త నడక నడిచిన బ్రాహ్మణ వెల్లేముల కు 100 కోట్ల రూపాయలను కేటాయించి బ్రాహ్మణ వెల్లేములకు నీటిని తీసుకురావడం జరిగిందన్నారు . తమ ప్రభుత్వ హాయంలో పేదల కళ్ళలో సంతోషం కనబడుతున్నదని అన్నారు. చిన్నతనంలో తాను కూడా కింద కూర్చుని ఇలాగే భోజనం చేశానని ,తమ ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా చూస్తుందని, కులమతాలకు అతీతంగా అందరూ మంచి చదువులు చదువుకోవాలని యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అణగారిన వర్గాల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని చెప్పారు. రాబోయే కాలంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం నిర్మించి ఇవ్వనున్నదని, ముందుగా ప్లాట్లు ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇస్తుందని, ప్లాట్లు లేని వారికి స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**రామన్నపేట ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా రామన్నపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ విగ్రహం దగ్గర ఆయన చిత్ర పటానికి పూలమాల లేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, వనం చంద్రశేఖర్, ఎండి నాసర్, జెల్ల వెంకటేష్, కొత్తపల్లి అబ్రహం, రామిని రమేష్, ఎండి అక్రమ్, కోట సుధాకర్, కేశవ్ దాస్ వెంకటేష్,కొమ్ము శేఖర్, బొడ్డు శంకరయ్య,గురుకు శివ , గంగాపురం శంకర్, గాదే రాములు , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆలయాల్లో నిత్య దీపారాదనకై నూనె కాటన్ల అందజేత



**రామన్నపేట ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గోవింద మాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో నిత్య దీపారాధనకై 5,116 విలువ గల 3 కాటన్ల నూనె ఇడెం స్వరూప స్మారక సేవా సంస్థ అధ్యక్షులు ఇడెం రాధా శ్రీనివాస్ భావన రుషి పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆలయ చైర్మన్ పున్న రమేష్ సీసీ సమక్షంలో శుక్రవారం నాడు ఆలయ పూజారి చెన్నోజు వీరాచారికి అందజేశారు. గ్రామానికి చెందిన శివాలయానికి సుమారు 20వేల రూపాయల విలువగల 9 కాటన్ల నూనెను ఆలయ కమిటీ అధ్యక్షులు వనం సత్తయ్య కు శివాలయ కమిటీ ఆధ్వరంలో అందజేశారు. ఆంజనేయ స్వామి దేవాలయంలో నిత్య దీపారాధన కొరకు ఆలయ పూజారి వనం వెంకటేశం,తాటిపాముల స్వామి సమక్షంలో సుమారు 5700 విలువ గల మూడు కాటన్ల నూనె ఇడెం రాధ శ్రీనివాస్ అందజేశారు.

# వర్షాకాలంలో కురిసిన ప్రతి నీటి బొట్టు వడిసి పట్టి చెరువులకు మళ్ళించాలి

### ఈ వేసవిలో యుద్ధ ప్రాతిపదికన చేసే పనులపై సుదీర్ఘ చర్చ

### వర్షాకాలంలో కురిసిన ప్రతి నీటి బొట్టు వడిసి పట్టి చెరువులకు మళ్ళించాలి

### నియోజకవర్గంలో నీటి కొరత లేకుండా చూడాలి



**నాంపల్లి, ఏప్రిల్,05(ప్రజా జ్యోతి):** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 501 చెరువులను విడతల వారీగా అభివృద్ధి చేయాలనీ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం మునుగోడులో తన క్యాపు కార్యాలయంలో నీటిపారుద అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చెరువులకు నీరు వచ్చే సహజమార్గాలను పటిష్టం చేయాలి. వర్షాకాలంలో కురిసిన ప్రతి నీటి బొట్టు ప్రవాహాన్ని చెరువులకు మళ్లించేలా పనులు అభివృద్ధి చేసుకోవాలి.క్షేత్రస్థాయిలో పనులు చేసే సందర్భంలో భూ సేకరణ, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి రెవిన్యూ అధికారులతో సమన్వయం చేసుకోవాలి.మొదటి విడతగా ఇప్పటికే 193 పనుల అభివృద్ధికి ఎస్టిమేషన్స్ రెడీ చేసి ప్రపోజల్స్ పంపించిన అధికారులు ,వర్షకాలంలో కురిసిన ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి చెరువు లకు మల్లించు కునేలా సహజ మార్గాలను పటిష్టం చేసుకోవాలన్నారు. మనుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల రంగంలో నిష్ణాతులైన రిటైర్డ్ అధికారులు, రెవిన్యూ అధికా రులు, మునుగోడు నియోజకవర్గ పరిధిలో పనిచేసే నీటిపారుదల అధికారులు, పలు మండలాల ముఖ్య నాయకులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు..మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 501 చెరువులను విడతల వారిగా అభివృద్ధి చేసుకోవాలని.. మొదటి విడతగా 124 చెరువులు, 17 చెక్ డ్యాములు, ఒక అని కట్స్, 41 భూ అంతర్గత చెక్ డ్యాం లు, ఫీడర్ చానల్స్ అన్ని కలుపుకొని 193 పనులు అభివృద్ధి చేయడానికి ఎస్టిమేషన్స్ వేసి ఉన్నతాధికారులకు ప్రపోజల్స్ పంపించారు.ఈ వేసవిలో యుద్ధ ప్రాతిపదికన చేసే పనులపై సుదీర్ఘ చర్చ జరిగింది. ముఖ్యంగా వర్షపు నీరు చెరువులలోకి చేరడానికి సహజమార్గాలైన ఫీడర్ చానల్స్ ని పటిష్టం చేయడం, చెరువు కట్టలను పటిష్ట పరచడం,చెరువుల్లో పూడిక తీసి నీటి నిలువ సామర్థ్యాన్ని పెంచే విధంగా పనులు వేగవంతం చేయాలన్నారు.మునుగోడు మండలంలో 5 ఫీడర్ ఛానల్స్, నాంపల్లి మండలంలో 4 ఫీడర్ చానల్స్, చండూరు మండలంలో 7 ఫీడర్ చానల్స్, గట్టుప్పల్ మండలంలో 1 ఫీడర్ ఛానల్, నారాయణపూర్ మండలంలో 2 ఫీడర్ చానల్స్, మర్రిగూడ మండలంలో 3 ఫీడర్ చానల్స్, చౌటుప్పల్ మండలంలో 2 ఫీడర్ చానల్స్ పనులు పూర్తిచేసి వీటి పరిధిలో ఉన్న చెరువులను వర్షపు నీటితో నింపాలన్నారు.ఫీడర్ చానల్స్ అభివృద్ధి చేసే సందర్భంలో భూసేకరణ లాంటి అంశాలను ఎప్పటికప్పుడు క్లియర్ చేయడానికి రెవిన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా కురిసే ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టి ఉపయోగించుకునేలా సమగ్ర ప్రణాళిక రూపొందించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు..రాబోయే మూడున్నర సంవత్సరాలలో విడతల వారీగా చిన్న నీటి వనర ుల ను పటిష్టపరుచుకుని నియోజకవర్గంలో నీటి కొరత లేకుండా చూడాలన్నారు .ఈ సమీక్ష సమావేశంలో చండూరు ఆర్డివో శ్రీదేవి, ఎమ్మార్వోలు, తెలంగాణ రిటర్న్ ఇంజనీర్స్ ఫోరం నాయకులు శ్యాం ప్రసాద్ రెడ్డి తో పాటు రిటైర్డ్ అధికారులు, మాల్ డివిజన్ డిప్యూటీ ఎస్ ఈ భద్రు, ఎలమంద, మర్రిగూడ డివిజన్ రాములు, చౌటుప్పల్ డివిజన్ మనోహర్, డి ఈ లు, ఏ ఈ లు పాల్గొన్నారు...

# సహస్ర పాఠశాలలో ఘనంగా పదవ వార్షికోత్సవం

### విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదవాలి

### సహస్ర పాఠశాల చైర్మన్ మైనం చంద్రశేఖర్



**సూర్యాపేట రూరల్,ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):**విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదవాలని శాస్త్ర పాఠశాల చైర్మన్ మైనం చంద్రశేఖర్ అన్నారు.శనివారం రాయిని గూడెం సమీపంలోని శాస్త్ర పాఠశాలలో 10వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు,ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు చిన్ననాటి నుండే చదువుతోపాటు సంస్కృతి,సాంప్రదాయాల పట్ల ఆసక్తి పెరిగేలా విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు.ఈ కార్యక్రమం తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్లు దొంగరి కరుణారావు, ఎలిమినేటి పుష్పలత, ప్రిన్సి పల్ రాజు, మాజీ సర్పంచ్ కరుణ శ్రీ, టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కలేట్లపల్లి శోభన్ బాబు,టిఆర్ఎస్ నాయకులు నేంద్ర మల్లారెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కళ్యాణానికి ముస్తాబైన సీతారామచంద్ర స్వామి దేవాలయం

**మునగాల ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):-**మునగాల మండల కేంద్రంలోని శ్రీ సీతరామచంద్ర దేవాలయం సీతారాముల కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు దేవినేని సీతారామయ్య తెలిపారు. ఉదయం 11:42 నిమిషాల ముహూర్తానికి స్వామివారి కల్యాణాన్ని నిర్వహిస్తున్నామని గ్రామంలోని ప్రతి ఒక్కరూ చిన్న పెద్ద కులమత తేడాలు లేకుండా ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కల్యాణం అనంతరం గ్రామ ప్రజలందరికీ ఉత్తం పద్మావతి యువసేన వ్యవస్థాపకులు తోగరు వేలాద్రి-హైమావతి దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా స్వామివారి అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆ సీతారామచంద్రస్వామి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని అన్నారు.



# అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో ఘనంగా డా"బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు..

**సమ సమాజ స్థాపన కై కృషిచేసిన తొలి భారత ఉపప్రధాని బాబు జగ్జీవన్ రావ్**
**మహాజనసోషలిస్ట్ పార్టీజిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ**
**నేటి రాజకీయనాయకులకు ఆదర్శప్రాయుడు**
**ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ.**



మునగాల ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):-మునగాల:కుల రహిత సమాజం కోసం పాటుపడిన తొలితరం దళిత నేత, సమతావాది, బడుగు బలహీన వర్గాలనేత,దేశ స్వాతంత్ర్యంకోసం,సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత,సమసమాజ స్థాపన కై కృషి చేసిన దళిత తొలి దేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాయ్ 118 వ జయంతి.మునగాల మండలపరిధిలోని కలకోవ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్భంగా ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మార్పీఎస్ %d% మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లాప్రధాన కార్యదర్శులు కొత్తపల్లి అంజయ్య మాదిగ, పాతకోట్ల నాగరాజు మాదిగ లు మాట్లాడుతూ, జయంతి వేడుకలు నిర్వహించి.అనంతరం గ్రామ గ్రామంలోని బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ, 50 ఏళ్లకు పైగా రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా పేరున్న ఆయన నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం అన్నారు. 1956 నుండి 1986 వరకు పార్లమెంటు సభ్యుడిగా కొనసాగి 30 ఏళ్ల పాటు కేంద్రమంత్రిగా పనిచేయడం రికార్డుగా నిలిచిందన్నారు. భారతదేశ ఉప ప్రధానిగా పనిచేసిన జగ్జీవన్ రాయ్ నిర్ణయాల్లో పరిపక్వత, కష్టాల్లో మొక్కవోని ధైర్యం,చర్చల్లో మేధావి తనం వంటి లక్షణాలే జగ్జీవన్ ను విలక్షణ నాయకుడిగా చేశాయన్నారు. ప్రత్యర్థులను సైతం ఆకట్టుకో గల రాజనీతిజ్ఞత, పరిజ్ఞానం ఆయన సొంతమన్నారు. దళితులు జనజీవన స్రవంతికి దూరంగా కావటానికి ఇష్ట పడని జగ్జీవన్ సమానత్వం కోసం చివరి వరకు పోరాడిన యోధుడిగా జగ్జీవన్ చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు.ఈకార్యక్రమంలోస్వరోస్ మండలఅధ్యక్షు గద్దల మోహన్ కుమార్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సిరా గణేష్, అంబేద్కర్ యువజనసంఘం నాయకులు సిర్ర అంజయ్య, అంబేద్కర్ యువజనసంఘం నాయకులు పాతకోట్ల విక్రం, మునగలేటి విగ్నేష్, మునగలేటి నాగేష్, ఉప్పరి వంశీ, మునగలేటి వెంకటేష్, పాతకోట్ల సందీప్, గద్దలగిరి,చిర్రా వంశి,పాతకోట్ల గోవర్ధన్, గద్దల ఋషి, తదితరులు పాల్గొన్నారు.

# వాన నీటిని ఒడిసి పట్టాలి

**ఫీడర్ ఛానల్ ను తవ్వి చెరువులను నింపాలి**
**మునుగోడు నియోజకవర్గం లో 501 చెరువులకు ప్రణాళికలు సిద్ధం**
**మొదటి విడతలో 193 చెరువులు, చెక్ డాం లకు ప్రతిపాదనలు సిద్ధం**
**నీటిపారుదల రంగ నిపుణులతో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమీక్ష**



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 05, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వర్షపు నీటిని పూర్తిగా ఒడిసిపట్టి చెరువులు నింపడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీటిపారుదల అధికారులకు సూచించారు. మునుగోడు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో 501 చెరువులు ఉన్నాయన్నారు. ప్రతి సంవత్సరం కురిసే వర్షపు నీటితో ఈ చెరువులను నింపడానికి కావలసిన చెక్ డ్యాములను, కాలువలను తవ్వించడానికి అధికారులతో ప్రణాళికను సిద్ధం చేశారు. మొదటి విడతగా 124 చెరువులు, 17 చెక్ డ్యాములు, ఒక అని కట్, 41 నువ్వు అంతర్గత చెక్ డ్యాములతో పాటు 193 పనులను చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ వేసవికాలంలో యుద్ధ ప్రాతిపదికన ఈ పనులను చేపట్టాలని, చెరువు కట్టలను పటిష్టం చేయాలని, చెరువుల్లో కూడికలు తీసి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మునుగోడు మండలంలో ఐదు ఫీడర్ ఛానల్, నాంపల్లి మండలం లో నాలుగు, చండూరు మండలంలో ఏడు, గట్టుప్పల్ మండలంలో ఒకటి, సంస్థాన్ నారాయణపురం మండలంలో రెండు, మర్రిగూడ మండలంలో మూడు, చౌటుప్పల్ మండలంలో 2 ఫీడర్ ఛానల్ పనులను పూర్తి చేసి వర్షపు నీటిని చెరువులకు మళ్ళించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి, అన్ని మండలాల తహసిల్దార్లు, రిటైర్డ్ ఇంజనీర్ శ్యాం ప్రసాద్ రెడ్డి, మాల్ డివిజన్ డిప్యూటీ ఎస్ ఈ బద్రు, ఈఈ లు ఎలమంద, రాములు, మనోహర్, డీలు పలువురు ఏలు ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# తాసిల్దార్ కార్యాలయంలో జగ్జీవన్ రాయ్ జయంతి వేడుక

**మునగాల ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో జగ్జీవన్ రాయ్ జయంతి118 వేడుకలను ఘనంగా నిర్వహించారు. మునగాల మండల తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, కార్యాలయ సిబ్బంది, మీసేవ నిర్వాహకులు కార్తికేయ శర్మ పాల్గొన్నారు.



# ఎంపిఈఓ పోస్టులను పిఎస్ హెచ్ఎంలకు ఇవ్వాలి

**ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వివి నాయక్**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):**ఎంపిఈఓ పోస్టులను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలని ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వాంకుడోతు వెంకన్న నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అసోసియేషన్ సమావేశంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వాంకుడోతు వెంకన్న నాయక్, ప్రధాన కార్యదర్శి కె మధుసూదన్ రెడ్డి, కోశాధికారిగా కె నాగయ్య, అసోసియేటెడ్ అధ్యక్షులు గోపిరెడ్డి, బింగి శ్రీనివాస్, మహిళ అసోసియేటెడ్ అధ్యక్షురాలు బి వరమ్మ, ఎం సావిత్రి, కార్యదర్శిగా ఎస్ అంజయ్య, ఎ బాలు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎస్ డి జహీర్ లతో పాటు కార్యవర్గ స భ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వెంకన్న నాయక్ మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ పరిశీలనకు నోడల్ అఫీసర్లుగా నియమించాలన్నారు.ప్రతి పాథమిక పాఠశాలలో నలుగురు ఎస్ జిటిలు,ఒక పిఎస్ హెచ్ఎం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులందరికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర నాయకత్వం సహకారంతో జిల్లాలో మన హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు.ఈ కార్యక్రమమంలో ఎన్ సీతా,వాణి,గంగరాజు,ఎం కళావతి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతో అహత్యాయత్నం



**మునగాల ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):-** మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో శనివారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో ముసుకుల సైదిరెడ్డి తన యొక్క వ్యవసాయ భూమి వద్ద మోటారు మరియు స్టార్టర్ పెట్టెను ఇంటికి తీసుకు వెళ్లే క్రమంలో కరెంటు షాక్ తగిలి కింద పడిపోగా పక్కనే ఉన్నటువంటి రైతులు అతను వెళ్లడంతో సిపిఆర్ చేసి వెంటనే 108 సహాయంతో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని ఏదైనా ప్రైవేటు దావకానకు తరలించాలని ఆసుపత్రి సిబ్బంది తెలపడంతో కోదాడలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. అక్కడ ఉన్నటువంటి రైతులు మరియు గ్రామస్తులు ట్రాన్స్ఫార్మర్ వద్ద పరిశీలించగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కథనం ప్రకారం సైదిరెడ్డిని చంపాలన్న ఉద్దేశంతో ట్రాన్స్ఫార్మర్ నుండి మోటర్ స్టార్టర్ బాక్స్ కు అదనంగా వైరును లాగి స్టార్టర్ పెట్టకు కలెక్షన్ ఇవ్వడంతో సైదిరెడ్డికి షాక్ తగిలిందని వారు తెలిపారు. రాజకీయంగా తన ఎదుగుదలను ఓర్వలేక కరెంట్ షాక్ నేపథంతో తన తండ్రిని చంపాలని అనుకున్నారని కొడుకు శ్రీపతి రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# శేషు లేటు వాగు ఫీడర్ ఛానల్ పై ఎమ్మెల్యేకు విన్నపం



**నాంపల్లి, ఏప్రిల్,05,(ప్రజా జ్యోతి):**మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని తన క్యాంపు కార్యాలయంలో శనివారం నాంపల్లి మండలం పెద్దాపురం గ్రామస్తులు తమ సమస్యల పరిష్కారానికై విన్నవంతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు చెరువులోకి నీళ్లు వచ్చే శేషలేటి వాగు ఫీడర్ ఛానల్ గురించి ఎమ్మెల్యేతో చర్చించారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించి తొందర్లోనే పనులు చేపట్టడం జరుగుతుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, పెద్దాపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సత్యం ని కలిసిన మాజీ సర్పంచ్లు



**నాంపల్లి, ఏప్రిల్,05(ప్రజా జ్యోతి):** నూతనంగా ఎన్నికైనటువంటి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ని హైద్రాబాద్ లోనీ తన నివాసంలో శనివారం నాంపల్లి మండలంలోని చిట్టెంపాడు గ్రామ తాజా మాజీ సర్పంచ్ అబ్బనబోయిన చందు యాదవ్ మరియు రేవల్లి సుధాకర్ బండ తిమ్మాపురం మాజీ సర్పంచ్ లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శాలువాతో ఘనంగా సత్కరించారు.వారితో పాటు ఇరిగి మధు ఉన్నారు.

## అడ్డగూడూరు మండల కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాలు

**- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి**



**అడ్డగూడూర్ ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి )** అడ్డగూడూర్ మండల కేంద్రంలో మహనీయుల జయంతోత్సవాలు లో భాగంగా శనివారం నాడు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని యం ఆర్ పీ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. అధ్యక్షుడు సూరారం రాజు మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనలో నేటి యువత, మేధావులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పనుమటి సతీష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్ మాదిగ, సీనియర్ నాయకులు గజ్జెల్లి రవి మాదిగ, పోలేపాక అబ్బులు మాదిగ బాలెంల అయోధ్య మాదిగ మాజీ ఎంపీటీసీ గూడెపు పాండు బాలెంల మధు లింగాల శ్యామ్ సుందర్ రెడ్డి బాలెంల బాబురావు, చేడె మహేందర్, బైరెడ్డి సందీప్ రెడ్డి, బాలెంల అరవింద్, మారిశెట్టి మల్లేష్, గజ్జెల్లి క్రిష్ణ బాలెంల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తగా ఉండాలి సిఐ చరమంద రాజు




**మఠంపల్లి ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలంలోని కృష్ణ తండా గ్రామంలో శనివారం మఠంపల్లి మండల పోలీస్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశానుసారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు బాబు సమక్షంలో ముఖ్యఅతిది ; గా హుజూర్నగర్ సిఐ చరమందరాజు పాల్గొని మాట్లాడుతూ మూఢనమ్మకాలు, మద్యపానం,రోడ్డు ప్రమాదాలు,సమాజంలో జరిగే నేరాల పైన కనువిప్పు కలగాలని,సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని, యువకులకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు.పోలీసు కళాబృందం వారు కళా జాత ద్వారా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పోలీస్ సిబ్బంది,పోలీస్ కళాజాత బృందం,నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొలుగోలు కేంద్రాని ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామెల్



**అడ్డగూడూర్ ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి )** అడ్డగూడూరు మండలంలోని చౌళ్లరామారం గ్రామంలో ఐ కే పి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షపాతి అని అన్నారు. అదేవిధంగా రైతులకి ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసినట్లు మరియు సన్నలకు 500 బోనస్ యాసింగు పంటకు బిక్కేరు వాగులోకి నీరును తీసుకువచి ్చన ఘనత కాంగ్రెస్ దేనిని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవ ద్దని,ఐకెపి సెంటర్లలో మద్దతు ధరకు ధాన్యాన్ని అమ్ముకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలోఅడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి,కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ, పిఎసిఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, అడ్డగూడూరు ఎమ్మార్వో శేషగిరిరావు, అగ్రికల్చర్ ఏవో పాండురంగ చారి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్,చిత్తలూరు సోమన్న,, అర్ఐ ఉపేంద ర్,ఏ పీ యం వెంకటేశ్వర్లు,సీ సీ.ప్రసాద్,సంఘ బంధం అధ్యక్షురాలు దంతోజు సప్న, వివో సుజాత, మాజీ ఎంపీటీసీ బాకీ బాలయ్య, నిమ్మనగోటి యాదరాములు, బాలెంల సైదులు, , ఎస్సీ సెల్ అధ్యక్షులు పొట్టి పాక బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతుల దేవంజి, తోట రవీందర్,ఖమ్మంపాటి సోమన్న, అల్లం వెంకన్న, జానకిపురం గ్రామ శాఖ అధ్యక్షులు ననుబోతు సమ్మయ్య, పండుగ లింగయ్య గోవర్ధన్ రెడ్డి, సోమనారాయణ, కొమ్మిడి సతీష్ రెడ్డి, అంబటి సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ బుష్పాక చిన్నయ్య, రైతులు, గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా సన్నద్ధం చేయాలి: ఎంఈఓ పానుగోతు సైదా నాయక్

**- ఘనంగా న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల 31వ వార్షికోత్సవ వేడుకలు**

**పాఠశాలలో చదివిన వారు ఎంతోమంది ఉన్నత స్థానాల్లో ఉన్నారు:కె వి ప్రకాష్**






**చిట్యాల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి)** చిట్యాల పట్టణంలోని న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో 31వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిట్యాల మండల విద్యాధికారి పానుగోటి సైదా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకి చిన్నప్పటి నుండే ఉన్నత స్థాయికి ఎదేగేలా వారిని సన్నద్ధం చేయాలని తెలిపారు. ర్యాంకుల కోసం కాదు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడేలా విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. సమాజంలో పిల్లలు మానసికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సరే తట్టుకోవాలి అంటే చిన్నప్పటి నుండే వారిని ఆకోవలో ఆలోచింపచేసేలా చేయాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. అనంతరం కరస్పాండెంట్ కెవి.ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని ఈపాఠశాలలో




చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించారని జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్ లలో కూడా లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని గుర్తుచేశారు. చదువు ఒక్కటే కాకుండా సంస్కృతి, సాంప్రదాయాలు క్రీడల విషయంలో కూడా రాణించేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉషా ప్రకాష్,ఉపాధ్యాయులు అతుల్య అక్షయ్,అనంతుల వెంకన్న,నర్రా భిక్షంరెడ్డి,షాలిని,( శీలక్ష్మి,సబిత,జ్యోతి ,సుచరిత, పూర్ణకళ,లలిత, విజయలక్ష్మి,రెజి, సోసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్ స్టాండ్ ల నిర్మాణం పై సమీక్ష సమావేశం

**- మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**నాంపల్లి, ఏప్రిల్, 05 (ప్రజా జ్యోతి):** మునుగోడు నియోజకవర్గంలో మునుగోడు, చండూరు, నాంపల్లి, మర్రిగూడెం, నారాయణ్ పూర్ కేంద్రాలలో నూతన బస్టాండ్ల నిర్మాణం, కల్పించాల్సిన మౌలిక వసతుల పై ఆర్టీసీ అధికారులతో మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.నియోజకవర్గ కేంద్రంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైతే కొంత భూమిని సేకరించి నిర్మాణం జరగాలని, నల్గొండ నుండి చౌటుప్పల్ రహదారి నాలుగు లేన్లు గా మారబోతుందని ప్రయానికుల సంఖ్య పెరుగుతుందని దానికి తగ్గట్టుగా మెరుగైన మౌలిక సదుపాయలతో నిర్మాణం జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు..గత ప్రభుత్వం ప్రజా రవాణా వ్యవస్థను నాశనం చేసిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా రవాణా వ్యవస్థను పటిష్టం చేస్తుందన్నారు..దాంట్లో భాగంగానే మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. మర్రిగూడెం బస్టాండ్ రేనవేషన్, చండూరు, నాంపల్లి లలో నూతన బస్టాండ్ నిర్మించాలన్నారు. పనులకు సంబంధించి వెంటనే ప్రపోజల్స్ రెడీ చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో నల్గొండ రీజియన్ ఆర్ ఎమ్ జాన్ రెడ్డి తో పాటు ఆర్టీసీ అధికారులు, నాంపల్లి, మర్రిగూడెం, గట్టుప్పల్, మునుగోడు మండల నాయకులు పాల్గొన్నారు.

